కూటమి గెలుపులో బీసీల పాత్ర కీలకం

విశాలాంధ్ర-మంగళగిరి : ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందనే ఎన్డీఏ కూటమికి బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ఇచ్చి కూటమి గెలుపులో భాగస్వామ్యం చేసిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. శుక్రవారం మంగళగిరి లోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి గెలుపుపై 140 కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు 20 బీసీ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు నిర్వహించారు. పారేపల్లి మహేష్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కేసన శంకరరావు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన లాగానే తమ పాలను కూడా ఉంటుందని, అధికారంలోకి వచ్చిన తర్వాత నమ్మి వైసీపీకి ఓటు వేసిన బీసీలను నట్టేట ముంచాడని ఆరోపించారు. బీసీలు సంఘటితంగా ఏర్పడి తమ ఓట్లతోనే కూటమికి భారీ మెజార్టీ లభించిందని, ఇది బీసీల విజయంగా భావిస్తున్నామని కేశన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కన్నా మాస్టర్, ఉడత శ్రీనివాసరావు, తిరువీధుల కిరణ్, కాగితాల స్వాతి గౌడ్, అన్నవరపు నాగ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

మనోహర్‌కు, అరవిందబాబుకు శుభాకాంక్షలు : మిర్యాల గోపికుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయ దుందుభి మోగించిన జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను గుంటూరు పార్లమెంటరీ కాపు నాడు అధ్యక్షులు మిర్యాల గోపి కుమార్, గుంటూరు తూర్పు నియోజక వర్గం అధ్యక్షులు బండి రామప్రభు, దేగల వెంకటేశ్వరరావు, కాపు నాయకులు ప్రసాదరావు, కావూరి విజయ్‌చంద్, కేఎస్ఆర్ గ్రూప్ ఆఫ్ నర్సింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ కారసాని వెంకట్ తెనాలిలోని వారి కార్యాలయంలో నందు మర్యాద పూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబును మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మిర్యాల గోపి కుమార్ మాట్లాడుతూ రాజకీయపరంగా భవిష్యత్‌లో ఈ ఇరువురు ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

ముగిసిన వేసవి శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-తుళ్లూరు : తుళ్లూరులోని గ్రంథాలయంలో గ్రంథాలయాల వేసవి శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపాధ్యాయులు జె.శ్రీనువాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జె.శ్రీనువాస్ గ్రంథా లయ వేసవి శిక్షణా తరగతులు ప్రాముఖ్యతను తెలియజేశారు. అనం తరం శిక్షణా శిబిరంలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు బహుమ తులు ప్రధానం చేశారు. టి.గిరిధర్ కుమార్ మాట్లాడుతూ ఈ శిక్షణా శిబిరాలను ప్రతి సంవత్సరం విద్యార్థులు వినియోగించుకొని మంచి విజ్ఞానాన్ని పొందాలన్నారు. 26 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీ ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ముదిగొండ ప్రకాష్

విశాలాంధ్ర-తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి స్టేట్ జనరల్ సెక్రటరీగా తాడేపల్లి సంజీవ్ నగర్‌కి చెందిన ముదిగొండ ప్రకాష్ నియమితులయ్యారు. శుక్రవారం ఉదయం తాడేపల్లి మున్సిపల్ కార్యా లయం అంబేద్కర్ విగ్రహం ఎదుట రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి అధ్యక్షులు బుల్లా రాజారావు ముదిగొండ ప్రకాష్‌కి నియామక పత్రాన్ని అందజేశారు. ముదిగొండ ప్రకాష్ మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో మేడిపల్లి మణి కుమార్, కొల్లి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత మహిళ కుట్టు శిక్షణా ప్రారంభం

విశాలాంధ్ర-పెదనందిపాడు : స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) వారి సహకారంతో నిర్వహిస్తున్న రెండవ బ్యాచ్ ఉచిత మహిళ కుట్టు శిక్షణ శిబిరం నేడు ప్రారంభం కానుందని విజ్ఞాన కేంద్రం కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చుట్టుపక్కల గ్రామాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరాన్ని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళలు ఈ శిక్షణ శిబిరాన్ని వినియోగించుకొని స్వయం ఉపాధి పొందటానికి ప్రయత్నించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కాంట్రాక్ట్ నర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

◆ ఏపీ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ స్వచ్ఛంధ ప్రసాద్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దశాబ్ద కాలం పైగా వైద్యశాఖలో కాంట్రాక్ట్ నర్సింగ్ ఉద్యోగులుగా జీవనాన్ని వెల్లదీస్తున్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుల జీవితాలు నూతన ప్రభుత్వంలోనైనా మారాలని ఆంధ్రప్రదేశ్ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ స్వచ్ఛంద ప్రసాద్ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం నారా లోకేష్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భ ంగా స్వచ్ఛంధ ప్రసాద్ మాట్లాడుతూ అఖండ మెజారి టీతో అత్యధిక సీట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్న నారా చంద్రబాబు నాయుడుకి, కొణిదెల పవన్ కళ్యాణ్‌కి ఆంధ్రప్రదేశ్ నర్సస్ స్ట్రగుల్ కమిటీ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వం ఉద్యో గులను పెట్టిన ఇబ్బం దులే ఓట్ల రూపంలో ప్రజలు ప్రజా తీర్పునిచ్చారని, ప్రస్తుతం ఏర్పాటు కాబోతున్న ప్రభుత్వం కాంట్రాక్టు నర్సింగ్ ఉద్యోగుల పట్ల సానుభూతితో వ్యవహరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కొణిదెల పవన్ కళ్యాణ్‌పై నారా లోకేష్‌పై తమకు సంపూర్ణ నమ్మకం ఉందని, ఎన్నికలకు ముందే నారా లోకేష్ దృష్టికి కాంట్రాక్టు నర్సింగ్ అధికారుల సమస్యలను తీసుకెళ్లగా తమ ప్రభుత్వం రాగానే నర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చార న్నారు. దశాబ్ద కాలంగా పరిష్కారం కాని సమస్యలను ఈ ప్రభుత్వ నెరవేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా డిఎంఈ, వైద్య విధాన పరిషత్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ జాతీయ ఆరోగ్య మిషన్ కింద దాదాపు 11,500 మంది నర్సింగ్ స్టాఫ్ విధులు నిర్వహిస్తున్నారని, వారందరిని రెగ్యులర్ చేసి వైద్యశాఖపై చిత్త శుద్ధి నిరూపించుకోవాలి కోరారు. గత ప్రభుత్వ సమయంలో కరోనా వస్తే రోగులను కాపాడే ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయిన కాంట్రాక్టు నర్సింగ్ ఉద్యో గుల కుటుంబాలను గత ప్రభుత్వం పక్కన పెట్టిందని, కానీ తెలంగాణలో రాష్ట్ర నూతన ముఖ్య మంత్రి వైద్య సేవలలో నర్సింగ్ ఉద్యోగుల ప్రాధాన్యత గుర్తించి దాదాపు 7 వేల పైన రెగ్యులర్ స్టాఫ్ నర్సులా పోస్టులు విడుదల చేసి సరికొత్త అధ్యాయనానికి నాంది పలికినట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వం కూడా వైద్య శాఖలో కీలకం అయినా కాంట్రాక్టు స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేసి మరో కొత్త చరిత్రకి శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నర్సస్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర నాయకులు మనీషా, నాగలక్ష్మి పాల్గొన్నారు.

పుస్తక పఠనం ద్వారా మానసిక ఉల్లాసం

– ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు

విశాలాంధ్ర-పెదనందిపాడు : పుస్తక పఠనం వలన మానసిక ఉల్లాసం, విషయ పరిజ్ఞానం పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, గ్రంథాలయ పుస్తక పఠనం వలన ప్రపంచ జ్ఞానం కలుగుతుందని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు పేర్కొన్నారు. శాఖ గ్రంథాలయం, పెదనందిపాడు నందు గత 25 రోజులుగా నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా శుక్రవారం గ్రంథాలయ నిర్వాహకురాలు పి.సుభాషిణి అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గేరా మోహనరావు మాట్లాడారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునేందుకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయులు గుగ్గిలం సాయిబాబు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందిన గ్రంథాలయ ప్రాధాన్యతను మరువకూడదని, గ్రంథాలయ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తు ఎరగాలని కోరారు. వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సందర్భ ంగా గత 25 రోజులుగా శిబిరంలో పాల్గొని విద్యార్థులు నేర్చుకున్న చిత్రలేఖనం, నీతి పద్యాలు,నీతి కథలు, పెన్సిల్ ఆర్ట్, క్యారమ్స్, నృత్యం, పాటలు తదితర అంశాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలగతోటి రాజబాబు, గేరా మంజుల, మద్దిరాల బుజ్జి, గేరా రామస్వామి, ఆనందరావు, సుబ్బారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-తుళ్లూరు : ఐదేళ్లుగా పిచ్చిమొక్కలు, కంపతో అడవిని తలపిస్తున్న రాజధాని అమరావతిలో పిచ్చి మొక్కలు, కంప తొలగించే పనులు శుక్రవారం నుంచి ప్రారంభమ య్యాయి. ఈ-3, ఎన్-14 జంక్షన్‌లో పనులు ప్రారంభించారు. రోడ్డుకి ఇరువైపులా 50 మీటర్లు తొలగించాలని సీఆర్‌డీఏ అధికారులు తెలిపారు. ఐదేళ్లుగా పిచ్చి మొక్కలు, కంప పెరిగి అమరావతి ప్రాంతం అడవిని తలపి స్తోంది. వైసీపీ ప్రభుత్వం అమరావతి రాజధాని నిర్మాణ పనులను నిలిపి వేయడంతో అభివృద్ధి కుంటు పడింది. రైతుల ప్లాట్లలో, సీడ్ యాక్సెస్, కనెక్టివిటీ రహదారుల పక్కన కంపచెట్లు పెరిగిపోయాయి. రాయపూడిలోని ఐఏ ఎస్, ఐపీఎస్ అధికారులు భవన సముదాయాల ముందు నుంచి హైకోర్టుకు వెళ్లే రహదారి పక్కన పిచ్చి కంప పెరిగి రోడ్డు మీదకు వచ్చి ఇబ్బందికరంగా మారింది. కూటమి గెలిచి అధికారం చేపట్టనుండ డంతో సీఆర్‌డీఏ అధికారుల్లో చలనం మొదలైంది. పారిశుద్ధ్య కార్మికులు అక్కడ పిచ్చి చెట్లు, కంపను తొలగించి శుభ్రం చేశారు. రహదారులకు ఇరుపక్కల ఉన్న కంపను జేసీబీలతో తొలగించే కార్యక్రమానికి అధికారులు శ్రీకారం చుట్టారు.

నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రటరీగా బందెల దయాకర్ నియామకం

విశాలాంధ్ర-మంగళగిరి : నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రెటరీగా గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన బందెల దయాకర్ నియమితుల య్యారు. ఈ మేరకు నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్, యాంటీ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా ఫౌండర్ అండ్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ కెఎస్ జోతీ శ్వర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రెటరీగా దయాకర్ ఏడాది పాటు పదవీ బాధ్యతలు నిర్వర్తించను న్నారు. ఉగాది ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, మంగళగిరి నియోజక వర్గ మహాన్యూస్ ఛానల్ రిపోర్టర్‌గా, మంగళగిరి ఐబీఎస్ భవన్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న దయాకర్‌ను వరసగా రెండోసారి నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రెటరీగా నియమించడం విశేషం. తనను రాష్ట్ర సెక్రటరీగా నియమించి గుర్తింపు ఇచ్చిన హ్యూమన్ రైట్స్ నేషనల్ చైర్మన్ అండ్ ఫౌండర్ జ్యోతీశ్వర్‌రెడ్డి, ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

మహాకవి శ్రీశ్రీ కుమారుడు శ్రీ రంగం వెంకటరమణ మృతి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మహాకవి శ్రీశ్రీ కుమారుడు శ్రీ రంగం వెంకటరమణ(59) అనారోగ్య కారణాలతో అమెరికాలో చనిపోయినట్లు వారి బావ మరిది డాక్టర్ రమణ యశస్వి గుంటూరులో ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. మరణించిన శ్రీ రంగం వెంకటరమణ భార్య మాధవి గణపవరం గ్రామస్తురాలు. డాక్టర్ రమణ యశస్వి చిన్న చెల్లెలు. పాతికేళ్ళ క్రితం అమెరికా వెళ్లిన వారు ఫైజర్ కంపెనీ పరిశోధన విభాగంలో ఉద్యోగంలో చేరారు. వారికి ఒక కుమారుడు శ్రీనివాసరావు (శ్రీశ్రీ పేరు పెట్టుకున్నారు. ఒక కుమార్తె కవిత (శ్రీశ్రీకి ఇష్టమైనది), అమెరికాలో చదువుకుంటున్నారు. సరోజా శ్రీశ్రీ (మహాకవి శ్రీశ్రీ భార్య)ఎనభైఏళ్ళ వయసులో ఏకైక పుత్రుడు జూనియర్ శ్రీశ్రీ అనబడు వెంకటరమణను పోగొట్టుకోవడంతో సాహితీ లోకం దిగ్భ్రమ చెందిందని డాక్టర్ రమణ యశస్వి ఆవేదన వ్యక్తంచేశారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, కృష్ణా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జీవీ పూర్ణచంద్, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఎయిమ్స్ డైరెక్టర్‌తో ఎస్ఆర్ఎం బృందం భేటి

– పరిశోధనా రంగ ప్రాజెక్టులుపై పరస్పర చర్చలు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) డైరెక్టర్ డాక్టర్ మదబానందకర్‌తో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ బృందం శుక్రవారం భేటీ అయ్యింది. ఏడాది కిందట ఎయిమ్స్, ఎస్ఆర్ఎం వర్సిటీల నడుమ బోధన, పరిశోధనలకు సంబంధించి జరిగిన ఎంవోయూ గురించి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ ఆరోరా ప్రస్తావించారు. ఎంఓయూ ద్వారా తీసుకున్న నిర్ణయాలను అమలుపరిచేందుకు ఎయిమ్స్ సహకా రం అవసరమనీ, కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని ముందుకు వెళ్లాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ బయోలాజికల్ సైన్స్ ప్రొఫెసర్ డాక్టర్ జయశీలన్ మురుగయ్యన్ ఎస్ఆర్ఎం వర్సిటీ స్వరూపాన్ని తెలియజేస్తూ, పరిశోధనలకు సంబంధించిన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. యూనివర్సిటీలో జరుగుతున్న పరిశోధనల పురో గతిని వైస్ ఛాన్సలర్ మనోజ్ కుమార్ వివరించారు. ఈ భేటీలో ఎయిమ్స్ డైరెక్టర్తో పాటు డిప్యూటీ డైరెక్టర్ శశికాంత్, డాక్టర్ శ్రీమంత కుమార్ దాస్, డాక్టర్ దీప్తి, డాక్టర్ ఆరతిగుప్తా. ఎస్ఆర్ఎం వర్సిటీ డీన్ డాక్టర్ సినీ టామి, ప్రొఫెసర్లు మహేశ్ కుమార్ రవ్వా, డాక్టర్ కేపీ సునీత పాల్గొన్నారు.

యువకుడు హత్య

విశాలాంధ్ర-పెదనందిపాడు : పెదనందిపాడులో ముండ్లమూరి హరిప్రసాద్ (నాని) అనే యువకుడు గురువారం రాత్రి జరిగిన దాడిలో గాయపడి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్ర వారం ఉదయం ఐదున్నరకి మృతి చెందాడు. నాగులపాడు గ్రామానికి చెందిన దినేష్, మృతునిబావ, మృతుని మేనమామ కొడుకుల మీద అనుమానం వ్యక్తం చేస్తూ మృతుని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సీఐ నిసార్ బాషా శుక్రవారం తెలిపారు.

రాక్షస పాలనను ప్రజలు తరిమికొట్టారు

– టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి బొబ్బిలి రామారావు

విశాలాంధ్ర-గుంటూరు : అవినీతి, అరాచక పాలన సాగించిన వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టారని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి బొబ్బిలి రామారావు అన్నారు. ఈ మేరకు శుక్ర వారం స్థానిక టీడీపీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు మాట్లాడిన బూతులు, భాష...వాళ్ళు చేసిన అవినీతి, అరాచకాలకు తిరుగుబాటుగా ఓటు వేసిన రాష్ట్ర ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ ఐదేళ్ల రాక్షస పాలనలో దాడులు, దౌర్జన్యాలు, కక్షపూరిత చర్యలు చేపట్టిన వైసీపీ నాయకులు నేడు టీడీపీ నేతలు దాడులు చేస్తున్నారని పేర్ని నాని గవర్నర్‌కి ఫిర్యాదు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. వైసీపీకి రాష్ట్ర ప్రజలు శాశ్వత సమాధి కట్టారని, మరలా అధికారంలోకి వస్తామనుకోడవం మీ భ్రమ...అవివేకమన్నారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా నాయకులు వల్లంశెట్టి వీరయ్య, ఘంటసాల సోమశేఖర్, వీరిశెట్టి జగన్‌మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పరిపూర్ణ వ్యక్తిత్వ వికాస శిక్షణా శిబిరం

విశాలాంధ్ర-తెనాలి : స్టెప్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 16,17 తేదీలలో ఉచిత పరిపూర్ణ వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలం, నెక్కల్లు గ్రామంలోని శ్రీ రమణారావు, శ్రీమతి సావిత్రమ్మ ధ్యాన ఆరోగ్య ఆశ్రమంలో నిర్వహించనున్నట్లు స్టెప్ తెనాలి నియో జకవర్గ కన్వీనర్ తన్నీరు శివశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల నుండి 100 మంది ప్రతినిధులకు మాత్రమే అవకాశం ఉన్న ఈ శిక్షణా కార్యక్రమం ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, సుప్రసిద్ధ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు నాయకత్వంలో రీ ప్రోగ్రామింగ్ ఆఫ్ మైండ్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్, బిహేవియర్ మేనేజ్మెంట్, ఈగోసిస్టమ్, గోల్‌సెట్టింగ్, మైండ్‌ఫిట్నెస్, కౌన్సిలింగ్ టెక్నిక్స్, డీలింగ్ విత్ పీపుల్, హౌ టు ఓవర్కమ్ టెన్షన్, ఆర్ట్ ఆఫ్ పేరెంటింగ్, పబ్లిక్ స్పీకింగ్, లాఫింగ్ థెరపీ అనే 12 అంశాలపై నిష్ణాతులతో శిక్షణ యిస్తారని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొనే వారికి ఉచిత భోజన, వసతి సదుపాయాలతో పాటు మెటీరియల్ కూడా ఇవ్వబడును. పాల్గొనదలచిన వారు 9848366711 నెంబరును సంప్రదించగలరు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

సీఎం ప్రమాణ స్వీకారానికి బ్రహ్మానందపురంలో సిమెంట్ ఫ్యాక్టరీ ప్రాంగణం పరిశీలన : జిల్లా కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర-తాడేపల్లి: తాడేపల్లి బ్రహ్మానందపురంలోని ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రాంగణాన్ని టీడీపీ నేత అచ్చన్నాయుడు గుంటూరు జిల్లా కలెక్టర్ జిల్లా వేణు గోపాల్ రెడ్డి, ఎస్పీ తూషార్ డూడీ, జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి గనియా శుక్రవారం సాయంత్రం పరిశిలించారు. అనంతరం గన్నవరంలోని ప్రాంగణాన్ని పరిశీలించి తదుపరి నిర్ణయాన్ని తెలియ జేస్తామని ఉన్నతాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వల్లభనేని వెంకట్రావు, ఇట్టా పెంచలయ్య, పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన గళ్లా మాధవి

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలి చిన గళ్ళా మాధవి టీడీపీ జాతీయ అధ్య క్షులు నారా చంద్రబాబు నాయుడును టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. నారా లోకేష్ గళ్ళా మాధవితో మాట్లాడుతూ భారీ మెజారిటీ ఇచ్చిన ప్రజలు మనకు అంతే భారీ బాధ్యతను అప్పగించారని గుర్తు చేశారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలని గళ్లా మాధవికి సూచించారు. అదేవిధంగా కార్యకర్తలకు అండగా నిలవాలని కోరారు. అలాగే హిందూపురం ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరి బాలకృష్ణను కూడా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. టిక్కెట్ పొందిన అతి తక్కువ సమయంలోనే మంత్రి విడదల రజిని చిత్తుగా ఓడించిన శివంగి గళ్ళ మాధవి అని బాలకృష్ణ అభినందించారు.

తాబేదార్లుగా వ్యవహరించిన అధికారులకి శంకర్ గిరి మాన్యాలు తథ్యం

– రావిపాటి సాయి కృష్ణ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్ : అధికార దురహంకారంతో మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి తాబేదార్లుగా వ్యవహరించిన అధికా రులకి శంకరగిరి మాన్యాలు తథ్యం అని గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో సాయి కృష్ణ ఆధ్వర్యంలో సీఐడీ బాధితులతో కలిసి కేక్ కోసి బాణ సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కార్యాలయం వెలుపల ఉన్న అధికారులకు మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో సిఐడి కేసు బాధితులు చేరెడ్డి జనార్ధన్, షేక్ ఫిరోజ్, మంచోడు మణి, కరణం ప్రభాకర్, అభిరామ్‌లతో పాటు టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు వలివేటి కృష్ణ, పశ్చిమ అధక్షులు తల్లం శేఖర్, తెలుగు యువత నాయకులు నాగరాజు తదితరులు పాల్గున్నారు.

9న 'ఫిజియోథెరపీపై ఉచిత వైద్య సలహా శిబిరం'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్, హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా ప్రతి నెల రెండవ ఆదివారం నిర్వహిస్తున్న స్పెషలిస్టుల ఉచిత వైద్య శిబిరంలలో భాగంగా స్థానిక బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌ఓ భవనంలో ఈ నెల 9వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు ఫిజియోథెరపీ ఉచిత వైద్య సలహా శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి. సేవకుమార్, పావులూరి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం లో వెన్నునొప్పి, కండరాల బలహీనత, స్పోర్ట్స్ ఇంజురీస్, షోల్డర్ పెయిన్, సయాటికా, పక్షవాతం, ఆస్టియో ఆర్థరైటిస్, సెరిబ్రల్ పోల్సి, స్పాండి లైటిస్ వంటి సమస్యలపై ప్రముఖ ఫిజియోథెరపీ వైద్య నిపుణులు డాక్టర్ బి.రాజేష్ మాట్లాడనున న్నారని పేర్కొన్నారు. ఎవరైతే పైన తెలిపిన సమస్యలుతో బాధపడుతున్న పేషంట్లు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ టి.సేవకుమార్ కోరారు.

నీరబ్ కుమార్ ప్రసాద్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి(సీఎస్)గా పదవీ బాధ్యతలు స్వీకరించిన నీరబ్ కుమార్ ప్రసాద్‌కు అఖిలభారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం సాయంత్రం వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్‌కు శాలువ, పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు. డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక శాఖలను సమర్థవంతంగా నిర్వర్తించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు.

ఉరుములతో కూడిన వర్షం

విశాలాంధ్ర-తాడికొండ : తాడికొండ మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం ఉరుములతో కూడిన వర్షం పడింది. గంటకు పైగా వర్షం పడింది. ఇప్పటివరకు అధిక ఉష్ణోగ్రత, ఉక్కపోతతో తల్లడిల్లిన ప్రజానీకం వర్షం రాకతో కాస్తంత సేద తీర్చుకున్నారు. వాతావరణం కాస్తంత చల్లబడింది.

డై హార్డ్ డైస్ ఫ్యాక్టరీపై పడిన పిడుగు

విశాలాంధ్ర-గుంటూరు : ప్రకృతి వైపరీత్యాల వలన ప్రజలు ఇబ్బంది పడటం, ప్రాణాలు కోల్పోవడం, అంగవైకల్యం చెందడం తరచూ చూస్తూనే వుంటాం. డోకిపర్రు మరియు అమీనాబాద్ గ్రామాల పరిధిలోని డై హార్డ్ డైస్ ఫ్యాక్టరీ పై శుక్రవారం నాడు సుమారుగా మధ్యాహ్నం రెండు నుంచి రెండు గంటల 30 నిమిషాల మధ్యలో పెద్ద శబ్దం చేస్తూ పిడుగు పడింది. సిబ్బంది అందరూ ఒక్కసారిగా ఉలిక్కిపడి ఏమిటా అని చూడగా పెద్ద నిప్పు కండిగలతో ఉండటం గమనించారు.

పిడుగు పడిందని వారు నిర్ధారించుకున్నారు. ఆ శబ్దాలకు ఒక్క సారిగా ఫ్యాక్టరీ మొత్తం స్తంభించి కార్యకలాపాలన్నీ ఆగిపోవడం వలన ఆస్తి నష్టం ఏ మేరకు జరిగిందనేది ప్రస్తుతానికి తెలియ రాలేదు. ఫ్యాక్టరీకి అమర్చబడిన పిడుగు నిరోధక సాధనముల వల్ల పిడుగువల్ల యంత్రములు (ఖూరా) విద్యుత్ ఘాతమునకు లోనై అవి స్తంభించిపోయాయి.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 159 / 2022
(Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the debt Recovery Tribunal (Procedure) Rules, 1993)
Between :
UNION BANK OF INDIA,Pattabhipuram Branch,Rep. by its Chief Manager,Pattabhipuram,Guntur. ...Applicant
AND
M/s.Veeranjaneya Cotton Traders, rep. by its Proprietor and Others. ....Defendants
To:
D-1:M/s.Veeranjaneya Cotton Traders, rep. by its Proprietor-Regula Subhashini.
D-2:Regula Subhashini, W/o.Nageswara Rao. (Proprietor).
D-3:Regula Nageswara Rao, S/o.Venkata Subbaiah (GUARANTOR) all are R/o. Dr.No.20-18-197, 10th Line, D. S. Nagar, Etukuru Road, Guntur.
GUARANTORS:
D-4:Regula Nagendram, W/o. Venkateswarlu, R/o. Dr.No.20-18-252, 7th Line, D.S.Nagar, Etukuru Road, Guntur.
D-5:Regula Thirupathamma, W/o.Srinu,R/o. Dr.No. 20-18-424,11th Line,D.S.Nagar,EtukuruRoad,Guntur
D-6:Gude Brahmaiah, S/o. Chinna Ramaiah, R/o.Dr. No. 20-18-424, 11th Line, D.S.Nagar, Etukuru Road, Guntur.
D-7:Regula Tirupathaiah, S/o.Venkata Subbaiah, R/o. Dr.No.20-18-197, 10th Line, D. S. Nagar, Etukuru Road, Guntur.
D-8:Chereddy Ravi Kumar, S/o. Venkata Subbaiah, R/o. Dr.No.20-18-189, 10th Line, D. S. Nagar, Etukuru Road, Guntur.
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **27-06-2024** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.
REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

FEDBANK FINANCIAL SERVICES LIMITED
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: కనాకియా వాల్‌స్ట్రీట్, ఎ-వింగ్, 5వ అంతస్తు, యూనిట్ నం.501, 502, 511, 512, అంధేరి-కుర్లా రోడ్, చాకాల, అంధేరి ఈస్ట్, ముంబై, మహారాష్ట్ర-400093

స్వాధీనత ప్రకటన
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అధీకృత అధికారియైన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2022) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత/తనఖాదారు/ సహ-రుణగ్రహీతలైన (1) ఎం/ఎస్. శ్రీ రామా కిరాణా అండ్ ఫ్యాన్సీ జనరల్ స్టోర్స్ (ప్రొప్రైటర్ వహిస్తున్న దాని యజమాని ఎ.ఎస్.రావు (రుణగ్రహీత) (2) శ్రీ అద్దంకి నాగమల్లేశ్వరరావు తండ్రి సాంబయ్య (సహ-రుణగ్రహీత) (3) శ్రీమతి అద్దంకి ఆదిలక్ష్మి భర్త నాగమల్లేశ్వరరావు (సహ-రుణగ్రహీత) లకు నోటీసులో ప్రస్తావించిన మొత్తం బకాయి ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృచ్ఛిక ఖర్చుల వగైరాలతో కలిపి **21.03.2024** నాటికి రూ. **22,22,333/-** (ఇరవైరెండు లక్షల ఇరవైరెండు వేల మూడువందల ముప్పైమూడు రూపాయలు మాత్రమే) లను నోటీసు తేదీ నుండి 60 రోజుల్లో తిరిగి చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ తేదీ : 27 మార్చి, 2024 న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. మరియు తేదీ: 28 మార్చి, 2024న వార్తాపత్రికలో ప్రచురించడమైనది. రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున దిగువ సంతకందారు నిబంధనల్లో తెలిపిన నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించిన ఆస్తిని జూన్ 05, 2024 న లాంఛనప్రాయంగా స్వాధీనపర్చుకొనడమైందని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని మరియు ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు, ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృచ్ఛిక ఖర్చుల వగైరాలతో కలిపి 21.03.2024 నాటికి రూ. 22,22,333/- (ఇరవైరెండు లక్షల ఇరవైరెండు వేల మూడువందల ముప్పైమూడు రూపాయలు మాత్రమే) ల కొరకు ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ చార్జికి లోబడి వుంటుందని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు మరియు సాధారణప్రజలను హెచ్చరించడమైనది. హామీగా పెట్టిన ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

షెడ్యూల్-ఎ- ఆస్తి వివరాలు
(ఎఫ్ఎఫ్ఎస్ఎల్‌కు తనఖా పెట్టిన స్థిర ఆస్తి యొక్క వివరాలు)
గుంటూరు జిల్లా, చేబ్రోలు సబ్ జిల్లా, వడ్లమూడి గ్రామ పంచాయతీ, వడ్లమూడి గ్రామం, డి.నం. 208/29 మరియు డి.నం.208/23, 8వ బ్లాక్, డి.నం.8-31, అసెస్‌మెంట్ నం.1382, ఆర్‌సిసి భవనంతో ఉన్న స్థలం. హద్దులు: తూర్పు: అద్దంకి మూగయ్యకు చెందిన స్థలం, దక్షిణం: కొత్త విస్తీర్ణం ఉమ్మడి బజార్ మరియు పులి రాధాకృష్ణ మూర్తికి చెందిన ఆస్తి, పడమర: పులి రాధాకృష్ణ మూర్తికి చెందిన స్థలం, ఉత్తరం: ఆరేపల్లి బండయ్యకు చెందిన స్థలం. ఈ సరిహద్దుల పరిధిలో ఆర్‌సిసి డాబా ఇంటితో 266.6 చదరపు గజాలు లేదా 222.90 చదరపు మీటర్ల స్థలం.
శ్రీ అద్దంకి నాగమల్లేశ్వరరావు సొంత ఆస్తి
ప్రదేశము : గుంటూరు జిల్లా | సం/- అధీకృత అధికారి,
తేదీ : 05/06/2024 | ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

పాస్‌పోర్టు పోయినది
గుంటూరు జిల్లా తాడికొండ మండలం రావెల గ్రామానికి చెందిన కాకి నరేంద్ర, తండ్రి కాకి ఆనందరావుకు చెందిన పాస్‌పోర్టు పోయినది. పాస్‌పోర్టు నెంబరు వి.9885660, ది. 04-06-2024న రావెల గ్రామం నుండి తాడికొండ తహసిల్దార్ కార్యాలయానికి ఆటోలో వెళుతుండగా ఎక్కడో జారిపోయినది. ఎంత వెతికినా కనిపించలేదు. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు.
ఫోన్ నెంబర్: 77 9988 6748

ప్రకటన
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లక్ష్మీపురం శాఖ, గుంటూరు నందు శ్రీ సాయి బాలాజీ కన్‌స్ట్రక్షన్స్, గుంటూరు పేరిట లోగడ గల కరంట్ అకౌంట్ నెం. 38926631655 తాలూకు నెం.601698, 601699 మరియు 601700 గల మూడు చెక్కులు అకౌంట్ క్లోజ్ చేయు సమయమున పోయినవి. ఆ చుట్టుపక్కల ఎంత వెతికిన దొరకలేదు. కావున సదరు మూడు చెక్కులు ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ నందు అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లు కాక సదరు మూడు చెక్కులను ఉపయోగించి లావాదేవీలు ఏమైనా జరిపిన యెడల నేను తీసుకోను చట్టపరమైన క్రిమినల్ చర్యలకు బాధ్యులు.
గోనుగుంట్ల శేషయ్య
ప్రొప్రైటర్: శ్రీ సాయి బాలాజీ కన్‌స్ట్రక్షన్స్, ఫ్లాట్ నెం.307, విమజా ఎన్‌క్లేవ్, 2/4 విద్యా నగర్, గుంటూరు
సెల్ నెం. 9849259163

బహిరంగ ప్రకటన
నా క్లయింట్ అయిన గుంటూరు సిటీ, తారక రామనగర్ 1వ లైను, జె.కె.సి. కాలనీ రోడ్డు, శబరి అపార్ట్ మెంట్,డోర్ నెం.123-122, ఫ్లాటు నెం.5 బి కాపురస్తులు **దుడ్డెంపూడి వేణుగోపాల స్వామి, తండ్రి. లేటు హనుమంతరావు గారి** సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు తన ఆస్తి తాలూకు అనగా గుంటూరు డి., నల్లపాడు సబ్ డి.,జి.యం.సి.ఏరియాలో చేరిన, అంకిరెడ్డి పాలెం గ్రామ **డి.నెం.164/** ఎలో యం.3-04 సెంట్లలో మింజుమలె చ.గ.236.8లలో ఉత్తరపు వైపు చ.గ.133లు స్థలముకు చెందిన ఒరిజినల్ లింకు విక్రయ **దస్తావేజు నెం.1712/2004** ఎస్. ఆర్.ఓ .నల్లపాడు మరియు మరికొన్ని కాగితములను జిరాక్స్ చేయించుకోవాలని **ది.31-05-2024**న తన ఇంటి వద్ద నుండి వెళ్ళు సమయంలో మహాలక్ష్మి బార్ పరిసర ప్రాంతములలో పోయినవి. ఆ చుట్టుప్రక్కల ఎంత విచారించిన దొరికియుండలేదు. కావున సదరు ఒరిజినల్ లింకు విక్రయ **దస్తావేజు నెం.1712/2004** ఎవరికైనా దొరికిన యెడల నాకు గాని, నా క్లయింటుకు గాని అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.అట్లుగాక సదరు దస్తావేజును ఉపయోగించి ఏ విధమైన అన్యాక్రాంతములు చేసినను నా క్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.
వసుకూరి వెంకట సుబ్బారెడ్డి, అడ్వకేట్, విద్యానగర్ 1వలైను, గుంటూరు
సెల్: 91776 46766

CHANGE OF NAME
We, **MADAMANCHI NARASIMHARAO** and **MADAMANCHI RAMA DEVI** are the parents of **MADHAMANCHI AASHA CHOWDARI** (Old Name) (Minor) R/o. Flat No.102, Saraswathi Heights, JKC College Road, SVN Colony, Guntur, Guntur District - 522006, A.P., We have changed our daughter's name as **MADAMANCHI AASHA CHOWDARY** (New Name) D/o. **MADAMANCHI NARASIMHARAO.** Hereafter our daughter's name is known as **MADAMANCHI AASHA CHOWDARY** (New Name) D/o. **MADAMANCHI NARASIMHARAO.**

The Eluri Co-Operative Urban Bank Ltd.
(Regd. under A.P. Mutually Aided Co-Op. Societies Act, 1995)
Corporate Office, 4/11, Main Road, Brodipet, Guntur-522002. Ph : 0863-2230888, 2230889
GENERAL BODY MEETING NOTICE
It is proposed to convene General Body Meeting of the Eluri Co-Operative Urban Bank Ltd., Guntur Regd. No. AMC/GNT/DCO/2002/568 at **Venkatesh Grand, 2/2 Arundelpet, Guntur** on 30-06-2024 at 10.00 am to discuss the following Agenda. Therefore, all the members are requested to attend the meeting.
AGENDA
1. To read the Annual Report of the Bank for the year **2023-2024**
2. To consider to approve the **FAR 2023-2024** and allocate its profits
3. To approve the Budget for the year **2024-2025**
4. To increase the Authorized Share Capital from Rs.5.00 Crores to Rs.10.00 Crores consists A and B class shares.
5. To allot the share capital to a Member/Unit not more than 5% of the paid up share Capital as on the previous year Balance Sheet of the Bank.
6. Extension of Area of operation of the Bank to entire state of Andhra Pradesh.
7. Any other subject with the permission of the Chair.
Date : 08-06-2024 | By the Order of the Board, Sd/- Chief Executive Officer
Note : If the meeting is adjourned for want of quorum the same will be conducted on 08-07-2024

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- వ్యవసాయ శాఖ అధికారి హనుమంతరావు

విశాలాంధ్ర-పెదకూరపాడు : గ్రామీణ ప్రాంతాలలో రైతులు ప్రభుత్వం గుర్తించిన పత్తి మిర్చి విత్తనాలను కొనుగోలు చేయాలని వ్యవసాయ శాఖ ప్రత్యేక అధికారి హనుమంతరావు అన్నారు. మండల కేంద్రమైన పెదకూరపాడు 75 తాళ్లూరు బలుసుపాడు వివిధ గ్రామాలలో శుక్రవారం విత్తనాల షాపులు తనిఖీ నిర్వహించారు. అనంతరం హనుమంతరావు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి శాంతి మాట్లాడుతూ మండలంలోని 20 గ్రాములు రైతులు నకిలీ విత్తనాలతో మోసపోవద్దని, ప్రభుత్వం గుర్తించిన విత్తనాలతోని వ్యవసాయ సాగు చేయాలని, అలాగని ప్రభుత్వ సబ్సిడీ మీద అపరాలకు సంబంధించిన విత్తనాలను రైతులకు అందజేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.

ఏపీ మోడల్ స్కూల్‌లో తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం పరీక్ష

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలో వి.రెడ్డిపాలెం ఏపీ మోడల్ స్కూల్‌లో 7, 8, 9 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ నిమిత్తం శుక్రవారం పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి. రవి నాయక్ మాట్లాడుతూ తమ పాఠశాలలో 7,8,9 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ నిమిత్తం ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు పరీక్ష నిర్వహించామని అన్నారు. ఈ పరీక్షకు ఆయా తరగతుల కొరకు మొత్తం 57 మంది విద్యార్థులు హాజరైనారని, 7వ తరగతికి 22 మంది, 8వ తరగతికి 13 మంది, 9వ తరగతికి 22 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనారని అన్నారు. పరీక్ష ఫలితాలను త్వరలో వెల్లడించి, ఆయా తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ చేస్తామని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే చదలవాడను అభినందించిన ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్

విశాలాంధ్ర-నరసరావుపేట : ఎన్నికల్లో నరసరావుపేట నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి అత్యధిక మెజారిటీతో గెలుపొందిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబును ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటరీ ఎస్. గురుబ్రహ్మం ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు శుక్రవారం కలసి మెమొంటో బహుకరించి శాలువాతో ఘన సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సీపీడీసీఎల్ యూనిట్ సెక్రటరీ ఎం.శ్రీకాంత్, సెక్రటరీ కె.ప్రవీణ్, యూనియన్ నాయకులు ఎన్. వెంకట్, పల్నాడు జిల్లా ప్రెసిడెంట్ ఎస్.ప్రసన్న కుమార్, ట్రెజరర్ గిరిబాబు, అడిషనల్ సెక్రటరీ టి. శివ నారాయణ, జనరల్ సెక్రటరీ షేక్. అబూబకర్, ఆఫీస్ సెక్రటరీ కరీముల్లా, గంగాధరరావు, రఫీ, యాసీన్, వెంకట రాయుడు, సుభాని, మీటర్ రీడర్స్ జనరల్ సెక్రటరీ ఏ. శివసాయి, శ్రీనివాస్ రెడ్డి, రాధా కృష్ణ, షఫీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరాలు

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలో సంతగుడిపాడు, రొంపిచర్ల గ్రామ శాఖా గ్రంథాలయాలలో గత నెల 15 నుండి నిర్వహించబడుతున్న వేసవి విజ్ఞాన శిబిరములు శుక్రవారంతో ముగిసాయి. ఆయా శాఖా గ్రంథాలయాలలో జరిగిన ముగింపు సమావేశాలలో విద్యార్థులకు గ్రంథాలయాల ఆవశ్యకత గురించి వివరించారు. విద్యార్థులు ఖాళీ సమయాల్లో గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా వేసవి విజ్ఞాన శిబిరాలకు హాజరైన ప్రతి విద్యార్థికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖా గ్రంథాలయాధికార్లు కె.వెంకట్రావు, జి. సుబ్బారావు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపుతో సంబరాలు

విశాలాంధ్ర-దుర్గి : టీడీపీ గెలుపు పట్ల పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రమైన దుర్గిలో శుక్రవారం మండల మాజీ ఉపాధ్యక్షులు మేకల రామారావు ఆధ్వర్యంలో సంబరాలు తలపెట్టారు. ఈ సందర్భంగా బస్టాండు సెంటర్లో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అభిమాన నేత, పల్నాటి పులి, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని కోరారు. మేకల సురేంద్ర, ప్రతాప్, రామయ్య, మురళి, శ్రీహరి తదితరులు ఎంపీ శ్రీకృష్ణదేవ రాయలు, బ్రహ్మారెడ్డికి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

తప్పు చేస్తే ఇబ్బందులు తప్పవు

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : తప్పు చేసిన ప్రతి ఒక్కరూ కూడా చట్టపరంగా, న్యాయపరంగా వాళ్ళకి ఇబ్బందులు తప్పవని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ఐదు సంవత్సరాల పాలన తర్వాత టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు చాలా సంతోషంగా ఉన్నాయని, అధికారంలోకి రావటంతో బాధ్యతలు పెరిగాయని, ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని మేము బాధ్యతగా అందరూ కూడా కలిసికట్టుగా అభివృద్ధి వైపు గురజాల నియోజవర్గాన్ని తీసుకెళ్తామన్నారు. మీకు జరిగిన అవమానాన్ని దృష్టిలో పెట్టుకుని ఎవ్వరు కూడా వైసీపీ వాళ్లపై గానీ, ఎవ్వరిపై మీరు దాడులకు పాల్పడవద్దని సూచించారు. ఎవ్వరు కూడా ఇతరుల వ్యాపారాల్లో జోక్యం చేసుకోవద్దని, నియోజకవర్గంలో మీకు ఎవ్వరి నుంచైనా ఇబ్బందులు ఉంటే దయచేసి నా నెంబర్‌కు కాల్ చేయాలని కోరారు. తప్పకుండా ఎవరూ ఏ అవసరం ఉన్నా నియోజకవర్గ అభివృద్ధికి సంప్రదించవచ్చని, ఎటువంటి ఆందోళన కూడా ప్రత్యర్థ పార్టీలు పడాల్సిన పని లేదన్నారు. దయచేసి మీరందరూ కూడా సంయమనంతో ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 486 / 2024
(Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the debt Recovery Tribunal (Procedure) Rules, 1993)

Between :
Union Bank of India,Narasaraopet Main Branch, Arundelpet, Narasaraopet, Palnadu Dist., A.P. Rep by its Chief Manager-Talluri Kamalakara Rao ..Applicant
AND
M/s. Rainbow Packs, Rep. by its Proprietor and Others. ....Defendants

To:
D-1:M/s. Rainbow Packs, Rep. by its Proprietor - Kota Raja Sekhar,R/o.D.No.670/3A1, Vinukonda Bypass Road, Yallamanda Village,Narasaraopet Mandal, Narasaraopet -522 611.
D-2: Kota Raja Sekhar, S/o. Pothuraju,R/o.Dr.No.5-68, Chavitipalem, Santhamaguluru, Narasaraopet-522 611.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION
WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **05-07-2024** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

అధికారులను టెన్షన్ పెడుతున్న లోకేష్ రెడ్ బుక్

- భయాందోళనలకు గురవుతున్న వైసీపీకి కొమ్ముకాసిన అధికారులు

విశాలాంధ్ర-నరసరావుపేట : వైసీపీ నాయకుల అడుగులకు మడుగులొత్తిన పలువురు అధికారులకు లోకేష్ రెడ్ బుక్ కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. గత ప్రభుత్వంలో కొంత మంది పోలీసు అధికారులు గీత దాటి మరీ వ్యవహరించారు. టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టడంతో పాటు అక్రమంగా అరెస్టు పెట్టి వేధించారు. ముఖ్యంగా అమరావతి రైతులను తీవ్రంగా హింసించారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరించే అధికారులను, ప్రజా ప్రతినిధులను వదిలి పెట్టేది లేదని, అందరి పేర్లు రెడ్ బుక్‌లో రాస్తున్నానని నారా లోకేష్ పలుమార్లు హెచ్చరించారు. లోకేష్ హెచ్చరికలపై అధికారులను బెదిరిస్తున్నదంటూ సీఐడీ అధికారులు కోర్టులో పిటిషన్ వేశారు. చంద్రబాబు బెయిల్ రద్దు వాదనల సందర్భంగా సుప్రీంకోర్టులో ప్రభుత్వం తరుపున రెడ్ బుక్‌పై వాదనలు వినిపించారు. గత నాల్గు రోజుల ముందు వరకు లోకేష్ రెడ్ బుక్ పై హాస్యాస్పదంగా మాట్లాడుకున్న అధికా రులు ఇప్పుడు ఆ రెడ్ బుక్ పేరు చెబితే ఉలిక్కిపడుతున్నారు. తప్పు చేసిన ఏ ఒక్కర్నీ వదిలి పెట్టమని నారా లోకేష్ యువగళంతో పాటు ఎన్నిక ప్రచార సభల్లో హెచ్చరించారు. కూటమి ఘన విజయం సాధించిన తర్వాత నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతో కక్ష సాధింపులు తమ ప్రభుత్వంలో ఉండవని స్పష్టం చేశారు. రెడ్ బుక్‌ను అమలు చేయరా అని విలేకరులు ప్రశ్నిం చగా కక్ష సాధింపులు ఉండవని, తప్పు చేసిన వారిని వదిలి పెడతామని చెప్పలేదని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారందరి పేర్లు రెడ్ బుక్‌లో ఉన్నాయని, వారిపై చర్యలు తీసుకుంటా నని ప్రజలకు హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేరుస్తానని అంటు న్నారు. అంటే రెడ్‌బుక్ అమలు జరిగి తీరుతుం దని చెప్పకనే చెప్పారు. రెడ్ బుక్‌లో ఉన్న లోకేష్ బ్యానర్ లను జిల్లాలో పలు చోట్ల ఏర్పాటు చేశారు. దీంతో అధికారుల్లో గుబులు ప్రారంభమయింది. రెండు రోజుల క్రితం వైసీపీతో అంట కాగిన కొంత మంది అధికారుల్ని కలిసేం దుకు చంద్రబాబు నిరాసక్తత ప్రదర్శిం చారు. ప్రతిపక్షంపై కొంత మంది అధికా రులు వ్యవహరించిన తీరు, తప్పుడు కేసులు పెట్టి వేధించిన వైనంపై టీడీపీ అగ్రనాయకత్వంలో చాలా ఆగ్రహం ఉంది. అలాంటి అధికారులను క్షమించే ప్రశ్నే లేదని టీడీపీ శ్రేణులు అంటున్నారు. చంద్రబాబును కలిసేందుకు ఉండవల్లి లోని నివాసానికి వస్తున్న అధికారులం దరికి సిఎంఓ సెక్యూరిటీ చాన్స్ ఇవ్వడం లేదు. చీఫ్ సెక్రటరిగా ఉన్న జవహర్ రెడ్డికి కేవలం బోకే ఇచ్చే అవకాశం మాత్రమే కల్పించారు. ఆయన తీరుపై చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నారు. పైగా జవహర్‌రెడ్డిపై అనేక ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఆయన సెలవు పెట్టి వెళ్ళారు. అలాగే సీఐడీ చీఫ్‌గా ఉన్న సంజయ్ లీవు పెట్టి అమెరికా వెళ్లాలనుకున్నా ఆయన ప్రయత్నాలను నిలువరించారు. దీంతో ఆయన చంద్రబాబును కలిసేందుకు వెళ్లారు. ఆయనను సెక్యూరిటీ అధికారులు ఇంట్లోకి కూడా వెళ్లనీయలేదు. అలాగే ఇంటలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ సీతారామాంజనేలు, చంద్రబాబును కర్నూలులో అరెస్టు చేసిన కొల్లి రఘురామిరెడ్డి కూడా చంద్రబాబును కలిసేందుకు ప్రయత్నించారు. వీరినీ అనుమతించ లేదు. ప్రమాణ స్వీకార ఏర్పాట్లు చేస్తామని కలిసేందుకు ప్రయత్నించిన గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డిని కూడా దూరం పెట్టారు. ఆయనను కలిసేందుకు కూడా చంద్రబాబు ఆసక్తి చూపించలేదు. వీరంతా రెడ్ బుక్‌లో ఉన్నారని భావిస్తున్నారు.

- డిప్యుటేషన్ అధికారులు కీలకం...

డిప్యుటేషన్ పై వచ్చిన అధికారుల పేర్లు రెడ్‌బుక్‌లో ఎక్కువగా వున్నట్లు తెలుస్తోంది. జగన్ సీఎం అయిన తర్వాత ఇతర రాష్ట్రాల నుంచి డిప్యుటేషన్ పై వచ్చిన వారు ఇక్కడ కీలక పదవులు నిర్వహించి పలు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం మారగానే వారందరూ రిలీవ్ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. డెప్యూటేషనుపై వచ్చిన అధికారులను రిలీవ్ చేయకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తమను రిలీవ్ చేయాలంటూ సదరు అధికారులు దరఖాస్తులు చేసుకుంటున్నారు. స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రామకృష్ణ రిలీవ్ చేయమని లెటర్ పెట్టుకున్నారు. గనుల శాఖ ఎండీ వీజీ వెంకటరెడ్డి, సాక్షితో పాటు వైసీపీ ప్రచారానికి ప్రజాధనం దోచి పెట్టడంలో కీలక పాత్ర పోషించిన సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి, మద్యం స్కామ్‌ను తన చేతులపై నడిపించిన ఏపీ బెవరేజెస్ కార్పోరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డిలు తమ రాష్ట్రాలకు వెళ్లి పోతామని లెటర్లు పెట్టుకున్నారు. ఏపీఎఫ్ఎస్ఎల్ ఎండీ మధుసూధన్ రెడ్డి, పరిశ్రమల శాఖ కమిషనర్ చిలకల రాజేశ్వర్ రెడ్డి కూడా అదే చెబుతున్నారు. తెలంగాణాకు వెళ్లేందుకు ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్న ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ కు గ్రీన్ సిగ్నల్ రాలేదు. అయితే ప్రభుత్వం ఎవర్నీ కదలనీయకుండా చేస్తోంది. సెలవుపై వెళ్తానంటూ దరఖాస్తు చేసుకున్న టీటీడీ ఈఓ ధర్మారెడ్డి సెలవును తిరస్కరిం చారు. సెటిల్ చేయాల్సిన లెక్కలు చాలా ఉన్నాయని టీడీపీ నేతలంటున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం అనంతరం కీలకమైన విచారణలు, దర్యాప్తులు ఉండే అవకాశం ఉందాని కొంత మంది అధికారులు జైలుకెళ్లే అవకాశం ఉందని సమాచారం.

ఐదేళ్ల అరాచకాల ప్రక్షాళనపై ఇప్పుడు చూస్తోంది టీజర్ మాత్రమే: జీవీ

కూటమి నాయకులు, ప్రజల నుంచి జీవీకి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-వినుకొండ : ఐదేళ్లుగా దారితప్పిన అధికారులందరికీ నో ఎంట్రీ బోర్డు, ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి హైదరాబాద్ నివాసంలో సోదాలు కూటమి ప్రభుత్వం ఎలా ఉండబోతోంది అనడానికి టీజర్ మాత్రమే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. తెలుగుదేశం పార్టీ మొదట్నుంచీ చెబుతున్నట్లు అయిదేళ్లుగా వైకాపా చేసిన లాండ్, శాండ్, మైనింగ్, లిక్కర్ మాఫియాల మొత్తం నిగ్గు తేల్చి తీరుతామనీ ఆయన స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన అధిపతి పవన్‌కల్యాణ్ , లోకేష్ కూడా మొదట్నుంచీ అదే చెబుతున్నారనీ గుర్తు చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన జీవీ ఆంజనేయులును శుక్రవారం కూటమి నాయకులు, కార్యకర్తలు అభినందనలతో ముంచెత్తారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వినుకొండ కొత్తపేటలోని ఆయన నివాసానికి భారీగా తరలివచ్చారు. జీవీకి అభినందనలు తెలిపేందుకు వచ్చిన శ్రేణులతో సందడి వాతావరణం నెలకొంది. పూలమాలలతో సత్కరించారు. నాయకులు, కార్యకర్తలు తీసుకొచ్చిన కేక్ లను కట్ చేశారు. రాష్ట్ర ప్రజలు అందించిన అద్భుత విజయంతో కేంద్రంలో తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు కీలక పాత్ర పోషించే అవకాశం రావడమూ ఈ కలల సాకారానికి ఉపకరించనుందన్నారు. కేంద్రంలో మరోసారి చంద్రబాబు కింగ్‌మేకర్ పాత్ర పోషించనున్నారని, ఈ పాత్రను రాష్ట్రాభివృద్ధికి వినియోగించుకుంటామన్నారు. ప్రభుత్వ కార్యాలయలను ప్రజాపాలన వేదికలుగా జీవి మార్చుతామన్నారు.

కన్నాకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పదంలో నడిపిస్తా నని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. భారీ మెజార్టీతో ఉమ్మడి టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత, శుక్రవారం ఉదయం తొలిసారి నియోజకవర్గంలోకి అడుగుపెట్టిన కన్నాలక్ష్మీ నారాయణకు టీడీపీ, జనసేన పార్టీ బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గుంటూరు రోడ్ లోని నందిగామ క్రాస్ నుండి పట్టణంలోని రఘురామ్ నగర్ కాలనీ వరకు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు తనకు ఇచ్చిన మెజార్టీ తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. రానున్న కాలంలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణని శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమ వేద పాఠశాల విద్యార్థులు సత్కరించారు.

పుస్తక పఠనం జ్ఞానాన్ని నేర్పుతుంది : హెచ్‌ఎం రమణ

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల కేంద్రమైన పెదకూరపాడులో వేసవి శిక్షణ కార్యక్రమం శుక్రవారం విద్యార్థినీ, విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కె.వి రమణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు పుస్తక పఠణం జ్ఞానాన్ని పెంచుకోవచ్చని ఆయన అన్నారు. ప్రభుత్వాలు గ్రంథాలయ వేసవి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయటం శుభ పరిణిమన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి గెలిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. గ్రంథాలయ అధికారిని వాణి మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థినీ, విద్యార్థి తల్లిదండ్రులకు విద్యా ర్థులకు ఖాళీ సమయాలలో గ్రంథాలయానికి అలవాటు చేయాలని, అలా చేసినప్పుడు పిల్లలు ఉన్నత శిఖరాలకు వేదుగదల ఉపయోగపడుతుందని ఆనన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు : దాసరి శివనాగేంద్రం

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్రంలో జనసేన పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధించి సంచలన విజయాన్ని సొంతం చేసుకుందని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు దాసరి శివనాగేంద్రం అన్నారు. శుక్రవారం సాయంత్రం వడ్డేశ్వరంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పోటీ చేసిన చాలా నియోజకవర్గాల్లో పవన్ కళ్యాణ్‌ను నమ్మి పవన్‌పై అభిమానంతో అభిమానులు ఓట్లు వేసి కూటమిని గెలిపించుకోవడం జరిగిందన్నారు. ఏపీ ప్రజలు కూటమి విజయంతో చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని అన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా పవన్ కళ్యాణ్ కారణం కాగా ఆ పొత్తే ఈ ఎన్నికల్లో కూటమిని గెలిచిందని అన్నారు. సినిమా రంగంలో, పాలిటిక్స్‌లో సక్సెస్ అయిన అతికొద్ది మందిలో పవన్ కళ్యాణ్ ఒకరిగా నిలిచారని కొనియాడారు.

మాట నిలబెట్టుకున్నావు శభాష్ అరవిందబాబు

విశాలాంధ్ర-నరసరావుపేట : గెలిచి వస్తానన్న మాట నిలబెట్టుకున్నావు...శభాష్ అంటూ నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబును చంద్రబాబు నాయుడు భుజాలపై చేయి వేసి అభినందించారు. నరస రావుపేట ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలు పొందిన డాక్టర్ అరవింద బాబు శుక్రవారం తమ అధినాయకుడు చంద్రబాబును, యువ నాయకుడు లోకేష్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వైసీపీ బలంగా ఉన్న నరసరావుపేట నియోజకవర్గంలో ప్రత్యర్థుల దాడు లను ఎదుర్కొని ఊహకందని విధంగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన డాక్టర్ అరవింద బాబు చరిత్ర సృష్టించాడని చంద్రబాబు మెచ్చుకున్నారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకర్త లకు, నాయకులకు అండగా ఉండాలని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని యువ నాయకుడు లోకేష్ సూచించారు. తనకు సీటు కేటాయించి విజయానికి బాటలువేసిన చంద్ర బాబుకు, లోకేష్‌కు డాక్టర్ చదలవాడ ధన్యవాదాలు తెలిపారు.

శ్రీ వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

నారా భువనేశ్వరి, బ్రాహ్మణిలతో కలిసి పాల్గొన్న గుంటూరు ఎంపీ పెమ్మసాని సతీమణి శ్రీరత్న.

విశాలాంధ్ర-గుంటూరు : ఆ వెంకటేశ్వర స్వామి కృపా కటాక్షాలతో రాష్ట్రానికి పట్టిన గ్రహణం వీడిందని, ప్రజలకు ఇకనుంచి అన్నీ మంచి రోజులేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి, టీడీపీ జాతీయ ప్రధాన కార్య దర్శి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ సతీమణి బ్రాహ్మణి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి శ్రీరత్న అన్నారు. చినకాకానిలోని శ్రీ సాయి భూ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ పురోహితులు మంత్రోచ్చారణల నడుమ ఆ ముగ్గురికి ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా అందరూ స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం జరిగిన ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక మహిళలతో పాటు మహిళా కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

కన్నాను కలసిన డీఎస్పీ

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి సబ్ డివి జనల్ పోలీస్ అధికారి గుర్నాథ్ బాబు శుక్ర వారం రఘురానగర్‌లోని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. శాసనసభ ఎన్నికల్లో సత్తెనపల్లి నియోజకవర్గ నుంచి అసెంబ్లీ ఎన్నికైన కన్నా లక్ష్మీనారా యణను సత్తెనపల్లి సబ్ డివిజన్ అధికారితోపాటు పట్టణ సీఐ శ్రీనివాసరావు సీఐ రాంబాబు పట్టణ ఎస్సైలు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.

29న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-మాచర్ల : స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో ఈ నెల 29న జాతీయ లోక్ అదాలత్ జరుగ నున్నట్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీరామ్ శ్రీనివాస్ కళ్యాణ్ తెలిపారు. శుక్రవారం జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ మాట్లాడుతూ లోక్ అదాలత్ వేదిక ద్వారా రాజీ పడదగిన సివిల్, భరణం, గృహ హింస, బ్యాంకు, క్రిమినల్ వంటి కేసులను సులువుగా పరిష్కరించుకోవచ్చునన్నారు. రాజీకై ముందుకు వచ్చిన కక్షిదారులు సమీప పోలీస్ స్టేషన్ లేదా మండల న్యాయ సేవా కమిటీ సభ్యులకు వారి కేసు వివరాలను తెలియజేయాల్సి ఉందన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి శాఖా గ్రంథాలయం నందు మే నెల 15వ తేదీ నుంచి జూన్ నెల 7వ తేదీ వరకు నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం ఘనంగా ముగిసింది. గ్రంథాలయ అధికారి ఎన్. ఆరోగ్యం అధ్యక్షతన జరిగిన ముగింపు సభకు పౌర గ్రంథాలయశాఖ ఉప సంచాలకులు సీహెచ్ దీక్షితులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరం తరగతుల వలన పాఠశాల విద్యార్థులు వేసవి సెలవులలో పుస్తకాలకు దూరం కాకుండా పుస్తక పఠనం చేయుట, పుస్తక సమీక్షలు, గేమ్స్ ఆడటం వంటి కార్యక్రమాలతో విద్యార్థులు ఖాళీగా ఉండకుండా విజ్ఞానాన్ని పెంపొందించుకున్నారని తెలియజేశారు. తదుపరి ఈ శిబిరంలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. అతిథి ఎస్. శర్మ మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞా నాన్ని అభివృద్ధి పరచుకొనుటకు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కృష్ణ, షేక్.గఫూర్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానాన్ని, అందించేదే గ్రంథాలయాలు

- అమరావతి గ్రంథాలయ ఇన్‌ఛార్జ్ వెంకాయమ్మ

విశాలాంధ్ర-అమరావతి : విజ్ఞానాన్ని, వినోదాన్ని ఆరోగ్యవంతమైన పరిజ్ఞా నాన్ని అందించేందుకు గ్రంథాలయ సంస్థ ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాలు శుక్ర వారం తో విజయవంతంగా ముగిసినట్లు అమరావతి శాఖ గ్రంథాలయ ఇన్ ఛార్జ్ ఎం. వెంకాయమ్మ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన అమరావతిలోనే శాఖ గ్రంథాలయంలో మే 15వ తేదీ నుండి ఈ నెల 7వ తేదీ వరకు నిరంతరం విద్యార్థినీ, విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులలో భాగంగా విద్యార్థులకు సైన్స్ పరిజ్ఞానంతో పాటు డ్రాయింగ్, యోగా, కూచిపూడి, నృత్యం, సూర్య నమస్కారములు, ధ్యానం, ప్రాణాయామము తదితర అంశాలపై వివిధ శాఖలకు చెందిన అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ముఖ్యఅతిథిగా అమరావతి తహశీల్దార్ ఏవి రమణ, అమరావతి అమరలింగేశ్వర స్వామి దేవాలయ కార్యనిర్వహణ అధికారి ఏ గోపిశర్మ, ఆర్‌వివిఎన్ కళాశాల కరస్పాండెంట్ చేకూరి జాజిబాబు తదితరులు విద్యార్థినీ, విద్యార్థుల భవిష్యత్తుపై మాట్లాడారు. అనంతరం శిక్షణ తరగతుల మెరుగైన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్ర మాన్ని అమరావతి శాఖ గ్రంథాలయ ఇన్‌ఛార్జ్ ఎం. వెంకాయమ్మ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రంథాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అడిగొప్పల నుంచి అమ్మవారి దేవస్థానం వరకు పాదయాత్ర

- వెయ్యి మంది అడిగొప్పల టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-దుర్గి : మాచర్ల నియోజక వర్గం, దుర్గిమండలం, అడిగొప్పల గ్రామ వెయ్యి మంది టీడీపీ శ్రేణులు శుక్రవారం టీడీపీ జెండాలతో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నేతలు మాట్లాడుతూ ఈ నెల 12న జరిగే నూతన క్యాబినెట్ లో జూలకంటి బ్రహ్మానందరెడ్డికి మంత్రి పదవి కల్పించాలని కోరారు. తొలుత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ నెల 4న జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఉమ్మడి కూటమి విజయం సాధించడంతో ఈ పాదయాత్ర ద్వారా అమ్మవారి మొక్కు తీర్చుకున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలో మర్రిచెట్టుపాలెం, సుబ్బయ్య పాలెం, బుచ్చిపాపన్న పాలెం, రొంపిచర్ల విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో గల గ్రామాలలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఎఇ కె.రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిడుగురాళ్లలో గల 220/132/33 కెవి సబ్ స్టేషన్‌లో గల అత్యవసర మరమ్మత్తుల నిమిత్తము విద్యుత్ సరఫరా నిలిపివేయుచున్నామన్నారు. మండలంలో అన్ని గ్రామాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, 3ఫేస్ విద్యుత్ శనివారం తెల్లవారుజామున 12 గంటల నుండి ఉదయం 9 గంటల వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని కోరారు.

మహిమాన్విత లక్ష్మి సమేత తృతీయ వార్షికోత్సవం

విశాలాంధ్ర-వినుకొండ : మన రెండు తెలుగు రాష్ట్రాలలోనే మొట్ట మొదటిసారిగా శరవేగంగా నిర్మాణం జరిగి వైభవంగా పూజలు అందు కుంటున్న మహిమాన్విత లక్ష్మి సమేత శ్రీ శనీశ్వర స్వామి వారి దేవస్థానం నందు మూడు సంవత్సరాల తృతీయ వార్షికోత్సవం వేడు కలు సందర్భంగా అత్యంత వైభవంగా నిర్వహించబడుతున్నాయి. అందులో భాగంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు అర్చకులు జాన పాటి పరమేశ్వరరావు మాట్లాడుతూ మూడు రోజుల కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మొదటి రోజు గణపతి పూజ నవగ్రహ మండ పారాధన నవగ్రహ దేవతల షాడోప ప్రచార పూజలు శ్రీ చక్ర నవ వర్ణ పూజ శ్రీ చక్ర అభిషేకం శ్రీ లలితా సహస్ర అర్చనతో కుంకుమ పూజలు శ్రీ జేష్ఠ లక్ష్మీ మాత సన్నిధిలో నిర్వహించామని లోకకళ్యా ణార్థం నవగ్రహ హోమం లక్ష్మీ గణపతి హోమం శ్రీ సూక్తి భూ సూక్తి హోమం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు కూరాకుల రాము, రేవెల్ల శ్రీనివాసరావు, మల్లికార్జున, శ్రీకాంత్, భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ సోదరుల కృషి మరువలేనిది : గళ్ల మాధవి

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్ సోదరుల కృషి మరువలేనిదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళ మాధవి తెలిపారు. గల్లా మాధవి చంద్రబాబు నివాసం వద్ద ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగను కలిసి తన గెలుపులో కీలక పాత్ర పోషించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ గతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన మాధవి, నేడు ప్రజా ప్రజాప్రతినిధిగా సమర్థవంతంగా నిర్వర్తిస్తారన్న నమ్మకం తనకు ఉందన్నారు. పేదల మనిషి మాధవి అని మందకృష్ణ మాదిగ కొనియాడారు.

శివాలయంలో అన్నదానం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థాన ంలో శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అమావాస్యను పురస్కరించుకోని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు మాట్లాడుతూ శివాలయంలో ప్రతి నెలలో అమావాస్య రోజున అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కర్నాటి శివ సత్యనారాయణ, నంగళం ప్రసాద్, జూటు ఏడు కొండలు, కటారి విష్ణుమూర్తి, గూండా రామాంజనే యులు, దుంపల సాములు, దామర్ల వీరాస్వామి, నాగరాజు, ఖగ్గా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.